కంపోస్ట్ యూనిట్‌ను పరిశీలిస్తున్న కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

తడి, పొడి చెత్త వేరుగా అందించేలా చూడాలి

బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

వరంగల్, ఫిబ్రవరి 14 : తడి, పొడి చెత్త వేర్వేరుగా అందించేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. శుక్రవారం పోతన నగర్‌లోని కంపోస్ట్ యూనిట్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సమర్థ పారిశుధ్య నిర్వహణలో భాగంగా గ్రేటర్‌లో పలు డివిజన్లను మోడల్‌గా ఎంపిక చేశామన్నారు. అయా డివిజన్లలో చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. తడి చెత్తను కంపోస్ట్ యూనిట్లకు, పొడి చెత్తను డీఆర్‌ఏసీసీ సెంటర్లకు తరలిస్తున్నామని చెప్పారు. మోడల్ డివిజన్లలో తడి చెత్తను ఎరువుగా మార్చే ప్రక్రియ జరుతోందని, ఇది విజయవంతం అయితే గ్రేటర్‌లోని అన్ని డివిజన్లలో అమలు చేస్తామన్నారు. అనంతరం ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌లోని డ్రై రిసోర్స్ సెంటర్‌లో పొడి చెత్తను వేరు చేసే విధానాన్ని పరిశీలించారు. సీఎంహెచ్‌వో రాజారెడ్డి, ఎంహెచ్‌వో రాజేశ్, శానిటరీ సూపర్‌వైజర్ భాస్కర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్‌లు శ్యామ్‌రాజ్, వెంకన్న, ఐటీసీ వాప్ ప్రతినిధులు పవన్, గౌతమి పాల్గొన్నారు.

హైనా దాడిలో మరో దూడ మృతి

- వారం రోజుల్లో నాలుగు మృత్యువాత
- ఫారెస్టు అధికారులు పట్టించుకోకపోవడమే కారణమని రైతుల ఆరోపణ

ఐనవోలు, ఫిబ్రవరి 14 : వారం రోజుల వ్యవధిలో హైనా దాడిలో నాలుగు లేగదూడలు మృతిచెందాయి. మండలంలోని గర్మిళపల్లి గ్రామ పరిసరాల్లో హైనా వారం రోజుల నుంచి సంచరిస్తూ కట్టేసి ఉన్న లేగదూడలపై దాడి చేస్తున్నది. ఫారెస్టు అధికారులు పట్టించుకోకపోవడంతో హైనా లేగదూడలపై వేట కొనసాగిస్తున్నదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి చెందిన రైతు గండు రాజు గురువారం సాయంత్రం తన వ్యవసాయ బావి దగ్గర జెర్సీ దూడను కట్టేసి ఇంటికి వచ్చాడు. శుక్రవారం ఉదయం బావి దగ్గరి వెళ్లి చూసే సరికి దూడ కళేబరం కనిపించింది. దూడ మృతితో తనకు సుమారు రూ.10 వేల నష్టం జరిగినట్లు రాజు చెప్పాడు. కాగా, ఎట్టకేలకు ఫారెస్టు అధికారులు శుక్రవారం హైనా సంచరిస్తూ ప్రాంతాన్ని గుర్తించి బోన్ ఏర్పాటు చేశారు.

వైన్ షాపులో గొడవ.. ఒకరికి తీవ్ర గాయాలు

కమలాపూర్, ఫిబ్రవరి 14 : మండలంలోని అంబాల వైన్‌షాపులో శుక్రవారం సాయంత్రం గొడవ జరిగినట్లు గ్రామస్తులు తెలిపారు. అంబాలకు చెందిన శీలం సందీప్, శీలం రాకేశ్, బోయిని నరేశ్‌కు హనుమకొండకు చెందిన వ్యక్తుల మధ్య గొడవ జరిగినట్లు చెప్పారు. వైన్ షాపు పర్మిట్ రూం వద్ద గొడవ పడి ఇరు వర్గాలు బీరు సీసాలు, కర్రలతో కొట్టుకున్నట్లు చెప్పారు. దాడిలో శీలం సందీప్‌కు తీవ్ర గాయాలు కాగా, శీలం రాకేశ్‌కు స్వల్పగాయాలైనట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ఒకరిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలిసింది.

మెప్మా ఉద్యోగిపై చర్యలు తీసుకోవాలి

హనుమకొండ, ఫిబ్రవరి 14 : మెప్మా కార్యాలయంలో ఔట్ సోర్సింగ్ కింద పని చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్న ఉద్యోగిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దయాకర్, సందీప్ శుక్రవారంకలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. సదరు ఉద్యోగి గతంలో రెవెన్యూ శాఖలో పని చేస్తూ ఏసీబీకి పట్టుబడి సస్పెండ్ అయ్యాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఉద్యోగ విరమణ పొందిన తర్వాత ఔట్ సోర్సింగ్ ద్వారా మెప్మాలో చేరి సిబ్బంది, ఫీల్డ్ స్టాఫ్‌ను ఇబ్బంది పెడుతూ డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు.

పీడీఎస్ బియ్యం సీజ్

ఎల్కతుర్తి, ఫిబ్రవరి 14 : మండలంలోని సూరారం గ్రామంలో ప్రజల వద్ద నుంచి సేకరిస్తున్న బియ్యాన్ని ఎల్కతుర్తి ఎస్సై ప్రవీణ్‌కుమార్ శుక్రవారం సాయంత్రం పట్టుకున్నారు. భీమదేవరపల్లి మండలం కొప్పూర్‌కు చెందిన నర్రావుల ఆంజనేయులు ప్రజల వద్ద నుంచి కిలో రూ. 10 చొప్పున పీడీఎస్ బియ్యం సేకరించాడు. చర్చి పక్కనే 31క్వింటాళ్ల పంపిణీ బియ్యం నిల్వ ఉంచాడు. సమాచారం అందుకున్న ఎస్సై సిబ్బందితో అక్కడికి చేరుకొని బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. సేకరించిన బియ్యాన్ని దళారులు కోళ్ల ఫారాలకు రూ.16 చొప్పున విక్రయిస్తున్నట్లు తెలిసిందని, ఆంజనేయులుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. హెడ్ కానిస్టేబుల్ విఠల్, రాజు, వీరస్వామి ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

HOUSE FOR SALE

★ ఉర్సుగుట్ట నుండి ఖాజీపేట్ వెళ్ళు 150 ఫీట్ల రోడ్డు ప్రక్కన భట్టుపల్లి SR Prime Schoolకు ఎదురుగా గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న 2BHK Independent Houses అమ్మకానికి కలవు. సెల్: 7660008666/8309035091
NTW-27793

WANTED

jobs Apply Now!

★ Wanted PRO's / Agents for MBBS, B.Tech Abroad Admissions. Contact Immediately Cell: 8121554649
NTW-326594

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

GOLD FINANCE

★మీ బంగారం మణప్పురం, ముత్తూట్, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. 9160077916. స్పాట్ క్యాష్.
NT-337308

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961

WARANAGAL 9182777556

JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

పీఎంశ్రీ పాఠశాలల్లో వసతులు కల్పించాలి

కలెక్టర్ ప్రావీణ్య

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రావీణ్య

హనుమకొండ, ఫిబ్రవరి 14 : పీఎం శ్రీ పథకం (ప్రైమ్ మినిస్టర్ స్కూల్స్ ఫర్ రైసింగ్ ఇండియా) కింద ఎంపికైన పాఠశాలలకు మంజూరైన నిధులను వసతుల కల్పనకు వినియోగించాలని కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో పీఎం శ్రీ పథకం నిధుల వినియోగం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై సమావేశం నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. పదోతరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు ఉదయం, సాయంత్రం తప్పనిసరిగా గంటపాటు నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి విద్యార్థికి అల్పాహారం (స్నాక్స్) ఇవ్వాలని, విద్యాశాఖ రూపొందించిన అభ్యాస దీపికలను తప్పనిసరిగా వినియోగించాలన్నారు. ప్రతి పాఠశాల వంద శాతం ఫలితాలు సాధించేలా, విద్యార్థుల జీపీఏ పెరుగుదలకు కృషి చేయాలని ఆదేశించారు. జిల్లాలో పీఎంశ్రీ కింద ఎంపిక చేసిన 19 పాఠశాలల్లో నిధులు సకాలంలో వినియోగించాలన్నారు. ఈ పాఠశాలల్లో గ్రంథాలయాలు, మ్యూజికల్ బ్యాండ్, వివిధ రంగులతో డస్ట్ బిన్లను ఏర్పాటు చేయాలన్నారు. క్రీడోత్సవం, వార్షికోత్సవం తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. విద్యార్థులను చారిత్రక ప్రదేశాలు, ప్రతిష్టాత్మక విద్యాసంస్థలు దర్శించేలా కార్యక్రమం చేపట్టాలన్నారు. విద్యార్థులు తయారుచేసిన సృజనాత్మక కృత్యాలను పాఠశాలలో ప్రదర్శించేలా డిస్‌ప్లే బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. పాఠశాలల్లో గ్రీన్ ఫండ్ కింద కిచెన్ గార్డెన్స్ ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో డీఈవో వాసంతి, సమగ్ర శిక్ష గుణాత్మక విద్య సమన్వయ అధికారి శ్రీనివాస్‌రెడ్డి, కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ బద్దం సుదర్శన్‌రెడ్డి, జీసీడీవో సునీత, ప్రణాళిక అధికారి బోయినపల్లి మహేశ్, సహాయ గణాంక సమన్వయకుడు రఘు చందర్‌రావు పాల్గొన్నారు.

మీడియా స్పార్ట్స్ జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న దాస్యం వినయ్‌భాస్కర్

కేసీఆర్ క్రికెట్ చాంపియన్‌షిప్‌లో 'మీడియా స్పార్ట్స్' విజయం

ట్రోఫీ అందజేసిన దాస్యం వినయ్‌భాస్కర్

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 14 : హనుమకొండ ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్‌లో కేసీఆర్ క్రికెట్ చాంపియన్‌షిప్ పోటీల ఫైనల్లో కార్పొరేటర్స్ అండ్ డివిజన్ ప్రెసిడెంట్-11పై వరంగల్ మీడియా స్పార్ట్స్ విజయం సాధించింది. గెలిచిన జట్టుకు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ భాస్కర్ ట్రోఫీ అందజేసి అభినందనలు తెలిపారు. క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందన్నారు. అలాగే గ్రౌండ్‌లో నిర్వహించిన అండర్-10 క్రికెట్ పోటీల్లో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం వారికి ప్రోత్సాహక బహుమతులు, మెడల్స్, చాక్లెట్స్ అందజేశారు.

పుణేలో ముల్కనూరు సహకార సంఘం పవర్ ప్రజెంటేషన్

మాట్లాడుతున్న అల్లిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి

భీమదేవరపల్లి, ఫిబ్రవరి 14 : ఈ నెల 13 నుంచి 15వ తేదీ వరకు మహారాష్ట్రలోని పుణేలో సెంటర్ ఫర్ ఇంటర్నేషనల్ కోఆపరేషన్ అండ్ ట్రైనింగ్ ఇన్ అగ్రికల్చరల్ బ్యాకింగ్ రంగంపై ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ జరుగుతున్నది. ముల్కనూరు సహకార గ్రామీణ పరపతి సంఘం సక్సెస్ స్టోరీని పవర్ ప్రజెంటేషన్ ద్వారా అధ్యక్షుడు అల్లిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి వివరించారు.

ఇచ్చిన హామీలు, గ్యారెంటీలు అమలు చేయాలి

హనుమకొండ, ఫిబ్రవరి 14 : అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు, 6 గ్యారెంటీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 20న జరుగనున్న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం నక్కలగుట్టలోని కాళోజీ జంక్షన్‌లో చలో హైదరాబాద్ పోస్టర్లు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. గ్రామాల్లో ఇల్లు ఇస్తామని కాంగ్రెస్ నేతలు డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఏడో గ్యారెంటీగా ప్రజాపాలన అందిస్తామని వాగ్దానం చేశారని, కానీ రాష్ట్రంలో ప్రశ్నించే గొంతులు, మేధావులు, విప్లవ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించడంతో బూటకపు ఎన్‌కౌంటర్లు చేస్తుందన్నారు. ఉమ్మడి జిల్లా నాయకులు రాచర్ల బాలరాజు, గంగుల దయాకర్, ఏఐకేఎంఎస్ నాయకులు ఇనుముల కృష్ణ, మన్నె కరుణాకర్, పీడీఎస్‌యూ నాయకులు మర్రి మహేశ్, ఉడుత గణేశ్, పవన్, సుమన్, శ్రీనివాస్, ఆదిత్య పాల్గొన్నారు.

భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం

కమలాపూర్, ఫిబ్రవరి 14 : రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం అందుతుందని ఆర్డీవో రాథోడ్ రమేశ్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఉప్పల్, దేశరాజ్‌పల్లి గ్రామాల మధ్య రైల్వే గేట్ నంబర్-12పై నిర్మిస్తున్న ఆర్వోబీ కింద భూములు కోల్పోతున్న రైతులతో ఉప్పల్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద మాట్లాడారు. కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ శోభారాణి, ఆర్ఐ సమ్మయ్య పాల్గొన్నారు.

మూడు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

కమలాపూర్, ఫిబ్రవరి 14 : ఎలాంటి అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు సీఐ హరికృష్ణ శుక్రవారం తెలిపారు. కరీంనగర్ జిల్లా వీణవంక, జమ్మికుంట మండలాల్లోని మానేరు వాగు నుంచి ఇసుక తరలిస్తుండగా మర్రిపెల్లిగూడెం, కన్నూరులో పట్టుకున్నట్లు చెప్పారు. పోతిరెడ్డిపల్లికి చెందిన పరశురాం, కోరపల్లికి చెందిన అశోక్, విలాసాగర్‌కు చెందిన నాగరాజుపై కేసు నమోదు చేసినట్లు సీఐ వెల్లడించారు.

వ్యాయామంతో ఒత్తిడి అధిగమించొచ్చు

సమావేశంలో మాట్లాడుతున్న సీపీ

సుబేదారి/ఆత్మకూరు, ఫిబ్రవరి 14 : విధి నిర్వహణతో పాటుగా వ్యక్తిగత సమస్యలు ఉంటే స్నేహితులకు చెప్పుకోవాలని వరంగల్ సీపీ అంబర్ కిశోర్ ఝా పోలీసు అధికారులు, సిబ్బందికి సూచించారు. శుక్రవారం హనుమకొండలోని సీపీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విధి నిర్వహణలో ఒత్తిడిని అధిగమించడానికి ప్రతి రోజు వ్యాయామం లేదా యోగా చేయాలన్నారు. సమావేశంలో డీసీపీలు షేక్ సలీమా, రవీందర్, అదనపు డీసీపీలు రవి, సురేశ్‌కుమార్, ఏసీపీలు జితేందర్‌రెడ్డి, మధుసూదన్, నాగయ్య, అనంతయ్య పాల్గొన్నారు. అలాగే ఆత్మకూరు మండలంలోని కటాక్షపురం చెక్ పోస్టును సీపీ తనిఖీ చేశారు. ఇక్కడ ఎన్ని కేసులు నమోదు చేశారని సీఐ సంతోశ్‌ను అడిగి తెలుసుకున్నారు.

'చేనేత' సమస్యలు పరిష్కరించాలి

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 14 : చేనేత సహకార సంఘాల సమస్యలు పరిష్కరించాలని సహకార భారతి ఎస్ఈసీ మెంబర్ తమ్మి నర్సయ్య అన్నారు. శుక్రవారం హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో సహకార భారతి వీవర్స్ సెల్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా రావాల్సిన సబ్సిడీలు, పథకాల కోసం ప్రయత్నిస్తామన్నారు. వరంగల్ జోన్ ఇన్‌చార్జీలు వెంకటేశ్వర్లు, సుమంత్, రాష్ట్ర కోశాధికారి యాదగిరి పాల్గొన్నారు.

నేడు కేయూలో సెమినార్

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 14 : కాకతీయ విశ్వవిద్యాలయ మహిళా ఇంజినీరింగ్ కాలేజీ ఆధ్వర్యంలో ఒక రోజు సెమినార్ ఆన్ వీడియో ఎన్‌కోడింగ్ యూజింగ్ ఎంఎల్ అనే అంశంపై విశ్వవిద్యాలయ సెనేట్ హాల్‌లో శనివారం నిర్వహిస్తున్నట్లు కాలేజీ ప్రిన్సిపాల్ భిక్షాలు తెలిపారు. ముఖ్య అతిథిగా వైస్ చాన్సలర్ ప్రతాప్‌రెడ్డి, గౌరవ అతిథిగా రిజిస్ట్రార్ రామచంద్రం, నిట్ ప్రొఫెసర్ శ్రీనివాస్ ప్రధాన వక్తగా హాజరవుతారని పేర్కొన్నారు.

వైద్య కళాశాలల్లో ప్రాక్టికల్స్ దందా అరికట్టాలి

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 14 : దక్షిణ తెలంగాణలో కాళోజీ హెల్త్ యూనివర్సిటీ పరిధిలో ఉన్న వైద్య కళాశాలల్లో ప్రాక్టికల్స్ పరీక్షల పేరిట ఒక్కో పీజీ విద్యార్థి నుంచి ఏకంగా రూ.లక్ష నుంచి 2లక్షల చొప్పున వసూలు చేస్తున్నారని, ఈ దందాను అరికట్టాలని బీసీ విద్యార్థి సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కేయూ ఇన్‌చార్జి నాగరాజు గౌడ్ డిమాండ్ చేశారు. బీసీ విద్యార్థి సంఘం కేయూ అధ్యక్షుడు సుమన్‌రాజ్ ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రాక్టికల్స్‌లో 90 నుంచి 95 శాతం మార్కులు వేస్తామని చెప్పి విద్యార్థులను మభ్యపెట్టి విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి లక్షలు దన్నుకుంటున్న కళాశాలలను సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే స్పందించి సీజ్ చేసి, క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. బీసీ విద్యార్థి సంఘం ఉపాధ్యక్షులు తరుణ్, రాఘవేందర్, కోశాధికారి రవితేజ, సోషల్ మీడియా ఇన్‌చార్జి నితిన్, జగదీష్ పాల్గొన్నారు.

విద్యారంగాన్ని గాలికి వదిలేసిన సర్కారు

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 14 : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర గడుస్తున్నప్పటికీ విద్యాశాఖ మంత్రిని నియమించకుండా విద్యారంగాన్ని గాలికి వదిలేసిందని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు కాంపాటి పృథ్వీ, ఉపాధ్యక్షులు నర్సింహారావు ప్రభుత్వాన్ని విమర్శించారు. శుక్రవారం కేయూ లైబ్రరీ బిల్డింగ్ వద్ద విద్యార్థులు నిరసన కార్యక్రమం చేపట్టారు. రాష్ట్ర నాయకులు కావ్య, అనూష, కేయూ కన్వీనర్ బాలు, శ్రీజ, సాధన, గణేశ్, చారి, వంశీ, వినయ్ పాల్గొన్నారు.

యువత మత్తు పదార్థాల బారిన పడొద్దు

భీమదేవరపల్లి/దామెర, ఫిబ్రవరి 14 : యువత గంజాయి వంటి మత్తుపదార్థాల బారిన పడి తమ ఉజ్వల భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని ముల్కనూరు ఎస్సై నంద్రు సాయిబాబు అన్నారు. మండలంలోని ముల్కనూరులో ఏకేవీఆర్ జూనియర్ కళాశాల, మోడల్ స్కూల్ విద్యార్థులకు మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై పోలీస్ కళాజాత నిర్వహించారు. గంజాయి ఎవరైనా అమ్మినా, తాగినా వెంటనే 8712584473 నంబర్‌కు సమాచారం అందించాలన్నారు. సైబర్ నేరాల ఉచ్చులో పడొద్దన్నారు. ఏకేవీఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భూపతి శ్రీకాంత్, ఏఎస్సై సంపత్, కళాబృందం ఇన్‌చార్జి నాగమణి, పోలీసు సిబ్బంది విలియమ్, వెంకటేశ్వర్లు, రత్నయ్య, శ్రీనివాస్, నారాయణ, విక్రమ్ రాజు, చిరంజీవి పాల్గొన్నారు. దామెర మండలంలోని ఓగులాపురం శివారులోని కేర్ ఫార్మసీ కళాశాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జరిగిన అవగాహన సదస్సులో ప్రిన్సిపాల్ సుధీర్‌కుమార్ మాట్లాడుతూ.. సైబర్ మోసాలు జరిగితే వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేయాలని కోరారు.

కూలీలకు పని కల్పించాలి

కమలాపూర్, ఫిబ్రవరి 14 : గ్రామాల్లో 30మంది కూలీలకు ఉపాధిహామీ పని కల్పించాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాస్‌రావు ఆదేశించారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఉపాధి భరోసా కింద అనుమతి పొందిన క్యాటిల్ షెడ్లు, నాడెం కంపోస్ట్ పిట్స్, పొలం బాటలు, సీసీ రోడ్లు, గ్రామ పంచాయతీ భవన నిర్మాణం, పండ్ల తోటల పెంపకం వంటి పనులను మార్చి 25లోగా పూర్తి చేయాలన్నారు. వన మహోత్సవంలో నాటిన మొక్కల్లో 85శాతం బతికేలా చూడాలన్నారు. ఎంపీడీవో బాబు, ఎంపీవో రవి, ప్లాంటేషన్ మేనేజర్ శ్రీనివాస్‌రెడ్డి, టెక్నికల్ అధికారి శ్రీధర్, స్వచ్ఛ భారత్ మిషన్ అధికారి సంపత్, ఏపీవో రమేశ్ పాల్గొన్నారు.

డీసీసీబీ, ప్యాక్స్ పదవీకాలం పొడిగింపు

మంత్రి చేతుల మీదుగా గడువు పొడిగింపు ఉత్తర్వులు అందుకుంటున్న చైర్మన్లు

హనుమకొండ, ఫిబ్రవరి 14 : రాష్ట్రంలోని పీఏసీఎస్, డీసీసీబీ పాలకవర్గాల పదవీ కాలాన్ని ఆరు నెలలు పొడిగిస్తూ శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా తెలంగాణ కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, డీసీసీబీ చైర్మన్లు సత్తయ్య, రమేశ్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, బోజారెడ్డి, వెంకటేశ్వరరావు, టీజీ క్యాబ్ ఎండీ గోపితో కలిసి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా ఉత్తర్వులు అందుకున్నారు. ఈ సందర్భంగా రవీందర్ రావు మాట్లాడుతూ.. సహకార సంఘాల పదవీకాలం పొడగించిన సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, కొండా సురేఖకు కృతజ్ఞతలు తెలిపారు.

సమష్టితత్వంతో జాతీయ స్థాయి సదస్సుల నిర్వహణ

- **కేయూ వీసీ ప్రతాప్‌రెడ్డి**

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 14 : సమష్టి తత్వం, సమన్వయంతో జాతీయస్థాయి సదస్సుల నిర్వహణ సాధ్యమని కేయూ వీసీ ప్రతాప్‌రెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ చరిత్ర, టూరిజం మేనేజ్‌మెంట్ విభాగ ప్రొఫెసర్ మనోహర్ సారథ్యంలో నిర్వహించిన 82వ ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్, 49వ ఎపిగ్రాఫికల్ సొసైటీ వార్షిక సమావేశం, 43 ప్లేస్ నేమ్స్ సొసైటీ వార్షిక సమావేశానికి సంబంధించిన దృశ్యమాలిక (ఆల్బమ్) ను సమర్పించిన సందర్భంగా విభాగ అధ్యాపకులతో ఆయన మాట్లాడారు. ఎంత పెద్ద సదస్సు అయినా నిర్వహించగల మానవ, ఇతర వనరులు విశ్వవిద్యాలయానికి ఉన్నాయని గుర్తు చేశారు. ఇలాంటి కార్యక్రమాలు విశ్వవిద్యాలయ ప్రతిష్టను మరింత పెంచుతాయన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ రామచంద్రం, విభాగాధిపతి రాజ్‌కుమార్, కృష్ణసుమంత్, నాగేశ్వర్‌రావు, కేవీఎస్ నరేందర్, శ్రీధర్, కుమార్ పాల్గొన్నారు.

జాతీయ సదస్సు పోస్టర్ల ఆవిష్కరణ..

కాకతీయ విశ్వవిద్యాలయ సెంట్రల్ లైబ్రరీ, డిపార్టుమెంట్ ఆఫ్ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్సు ఆధ్వర్యంలో 'వన్ నేషన్ వన్ సబ్‌స్క్రిప్షన్' అనే అంశంపై ఫిబ్రవరి 21న జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు సెమినార్ డైరెక్టర్, విశ్వవిద్యాలయ లైబ్రరీ మెంబర్ ఇన్‌చార్జి శ్రీలత, కన్వీనర్ రాధికారాణి తెలిపారు. దీనికి సంబందించిన పోస్టర్లను వారు వీసీ, రిజిస్ట్రార్‌తో కలిసి అవిష్కరించారు. కార్యక్రమంలో లైబ్రరీ అసిస్టెంట్లు ఇజాక్ ప్రభాకర్, తేజావత్ జావేర్, రవీందర్ ఉన్నారు.

వీసీకి దృశ్యమాలికను సమర్పిస్తున్న ప్రొఫెసర్ మనోహర్

కాజీపేట మీదుగా కుంభమేళాకు స్పెషల్ రైలు

కాజీపేట, ఫిబ్రవరి 14 : మహా కుంభమేళాకు అదనపు రైలును కాజీపేట మీదుగా నడుపుతున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. ఈ రైలును చర్లపల్లి- దానాపూర్-చర్లపల్లి మధ్య నడుపుతున్నారు. ఈ స్పెషల్ రైలు 07121 నంబర్‌తో చర్లపల్లి రైల్వే స్టేషన్ నుంచి ఈ నెల 17న మధ్యాహ్నం 3:10 గంటలకు బయలు దేరి మంగళవారం రాత్రి 11.55 గంటలకు దానాపూర్‌కు చేరుకుంటుంది. తిరిగి 07122 నంబర్‌తో దానాపూర్‌లో ఈ నెల 19న మధ్యాహ్నం 3:15 గంటలకు బయలుదేరి గురువారం రాత్రి 11:45 గంటలకు చర్లపల్లి రైల్వే స్టేషన్‌కు చేరుకుటుందని తెలిపారు. ఈ రైలు రాకపోకల్లో కాజీపేట, పెద్దపల్లి, రామగుండం, మంచిర్యాల, బెల్లంపల్లి, సిర్పూర్ కాగజ్‌నగర్ స్టేషన్లలో ఆగుతుందని చెప్పారు.

వందే భారత్ రైలు బోగీల కుదింపు?

19 నుంచి నాగపూర్ వందేభారత్‌కు 8 బోగీలు?

కాజీపేట, ఫిబ్రవరి 14 : సికింద్రాబాద్- నాగపూర్- సికింద్రాబాద్ మధ్య నడిచే వందేభారత్ 20101/20102 రైళ్లకు ఈ నెల 19వ తేదీ నుంచి 8 బోగీలను కుదించినట్లు రైల్వే అధికారులు తెలిపారు. సికింద్రాబాద్ రైల్వే అధికారలు కాజీపేట మీదుగా ఐదు నెలల క్రితం నాగపూర్ వందే భారత్ రైలును ప్రారంభించారు. వారంలో ఆరు రోజులు 20 బోగీలతో ఈ రైలు నడుస్తున్నది. కాగా, గడిచిన 5 నెలల్లో ఆక్యుపెన్సీ రేటు కేవలం 33 శాతం ఉండడంతో ఈ రైలును కేవలం 8 బోగీలకు కుదించినట్లు రైల్వే అధికారులు చెప్పారు.

చట్టాలపై మహిళలకు అవగాహన ఉండాలి

మాట్లాడుతున్న లీగల్ కౌన్సిలర్ శ్రీదేవి

ఆత్మకూరు, ఫిబ్రవరి 14 : చట్టాలపై ప్రతి మహిళకు అవగాహన ఉండాలని లీగల్ కౌన్సిలర్ శ్రీదేవి అన్నారు. శుక్రవారం ఆత్మకూరు సఖి వన్ స్టాప్ సెంటర్ ఆధ్వర్యంలో మహిళా కమ్యూనిటీ హాల్‌లో మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సమస్య ఉన్నప్పుడు ఉమెన్